

# బచావో తెలంగాణ

బీఆర్ఎస్ రజతోత్సవం

జంగ్ సైరన్ ఏప్రిల్ 27

## హటావో కాంగ్రెస్.. కేసీఆర్ జరూర్ ఆనా


S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

SANDESH PLUS

www.sandeshtv.in

బీఆర్ఎస్ రజతోత్సవ ప్రత్యేక సంచిక

ఒక పచ్చటి చెట్టును కూల్చేస్తేనే క్షమించలేం. భరించలేం. అసుంటిది పదేళ్ల కేసీయార్ శ్రమతో ఆకుపచ్చబంగారంగా మారిన తెలంగాణాను ఆగమాగం చేస్తామంటే తెలంగాణా పౌరులు ఎవరైనా ఊరుకుంటారా? కచ్చితంగా ఊరుకోరు. 1969 లో తెలంగాణా ఉద్యమం గురించి మా పెద్దల ద్వారా తెలుసుకున్నా. రక్తం పొంగిపోయింది. ఆ తర్వాత ఉమ్మడి రాష్ట్రంలో మోసపోయిన తెలంగానా గోసపడ్డది. నెత్తురు ఉడికిపోయింది. యువతకు ఉద్యోగాలు లేవు. చేసుకుందామంటే ఎలాంటి ఉపాధీ లేదు. మన నీళ్లు మనకి లేవు. మన నిధులు మనకి రావు. మన ఉద్యోగాలు ఎవరో ఎత్తుకుపోతారు. ఇదీ అప్పటి పరిస్థితి. ఉద్యోగాలు రాకనే అప్పటి తెలంగాణా యువత నక్సలిజం వైపు మొగ్గు చూపింది. అందరూ కాదు కానీ కొందరు యువతీ యువకులు విప్లవ బాట పట్టారు. యువతకు ఉద్యోగాలు వస్తేనే పరిస్థితి బాగుపడుతుందని అనిపించేది.



## ప్రాణాలకు తెగించి తెచ్చుకున్న తెలంగాణా

# ఆగమాగమైపోతుంటే ఊరుకుందామా?



### గాడి తప్పిన రాష్ట్రాన్ని కాపాడుకోడానికి మరోసారి పిడికిళ్లు బిగిద్దాం రండి

మరి యువతకు ఉద్యోగాలు వచ్చేదెలా? సరిగ్గా ఇలానే ఆలోచిస్తూ ఉండేవాడిని. సరిగ్గా అప్పుడే కేసీయార్ సారు తెలంగాణా ఉద్యమానికి పిలుపునిచ్చిండు. పదవులన్నింటినీ త్యాగం చేసి మరీ ఉద్యమంలోకి ఉరికిండు. త్యాగాలతోనే తెలంగాణా వస్తుందని చెప్పిండు. ఆయన త్యాగాలతోనే వచ్చిండు. సిపాయిల తిరుగుబాటు విఫలమైతే దేశానికి స్వాతంత్ర్యం వచ్చేదా? అని కేసీయార్ నిలదీసిండు. అప్పుడే నాకు నమ్మకం కుదిరింది. తెలంగాణా కేసీయార్ సారుతోనే వస్తదని గురి కుదరింది. అలా తెలంగాణా ఉద్యమంలోకి 20 ఏళ్ల వయసులోనే ఉరికినా. నాలా చాలా మంది వచ్చారు. అందరికీ కేసీయారే గురువు. ఆయనే దిక్సూచి. ఆయన అడుగు జాడల్లోనే మేమంతా పిడికిళ్లు బిగించాం. 14 ఏళ్ల పోరాటంలో లాఠీ దెబ్బలు తిన్నాం. పోలీసుల వేధింపులు నిర్బంధాలూ భరించాం. అక్రమ కేసులు..జైళ్లూ చూశాం. ఎన్ని బాధలు పెట్టినా ఉద్యమం ఆపలేదు. కేసీయార్ సార్ తెలంగాణా సాధించిన రోజునే మా అందరి ఇళ్లల్లో పెద్ద పండగ చేసుకున్నాం. మేమే కాదు యావత్ తెలంగాణా ప్రజలకు అదే మర్చిపోలేని పండగ.















తెలంగాణా కోసం కేసీయార్ సారు ప్రాణాలు సైతం లెక్కచేయలేదు. ఆమరణ దీక్షతో ప్రాణాల మీదకు తెచ్చుకున్నారు. ఇక చేసేది లేకనే కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఇవ్వక తప్పలేదు. అలా కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణాను అన్ని రంగాల్లో నెంబర్ వన్ చేశారు కేసీయార్. అందరూ తెలంగాణావైపే చూస్తున్నారంటే ఆయన పాలన వల్లనే సాధ్యమైంది అది . ఆయన కష్టపడి తెలంగాణాను గాడిలో పెడితే.. కాంగ్రెస్ పాలకులు వచ్చి చిందర వందర చేసి పారేశారు. అందరినీ యాగీ చేస్తున్నారు. ప్రతీ ఒక్కరినీ గోస పెడుతున్నారు. కాంగ్రెస్ కల్లబొల్లి కబుర్లు నమ్మి ప్రజలు అధికారం ఇచ్చారు. అందుకు ఇపుడు బాధపడుతున్నారు. కాంగ్రెస్ దుర్మార్గం ఎంతో కాలం కొనసాగదు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా మళ్లీ కేసీయార్ సారే సిఎం. అలాగని మనం అతి విశ్వాసంతో ఉండద్దు. ఆదమరచి ఉంటే కాంగ్రెస్ పదే పదే కాటు వేయాలని చూస్తుంది. మనం అప్రమత్తంగా ఉండాలె. కేసీయార్ కు వెన్నంటే ఉండాలి. మన తెలంగాణా మంచిగుండాలంటే కేసీయార్ నాయకత్వమే రావాలి. అందుకోసం మరోసారి మనమంతా ఉద్యమించాలి. ఈసారి ఇది తెలంగాణా పునరుద్ధరణకోసం చేసే ఉద్యమం. గాడి తప్పిన రాష్ట్రాన్ని దారిలోకి తెచ్చుకునే ఉద్యమం. అందుకే జాగోరే తెలంగాణా సోదరా.ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో మనం చూసింది చాలు. వాళ్లు చేసింది చాలు. మన ప్రభుత్వాన్ని మళ్లీ తెచ్చుకుందాం.ప్రతీ ఒక్కరం పునరంకితం





అవుదాం. మన అందరి కోసం కేసీయార్ సారు తన పదవులు వదులుకున్నారు. తన ప్రాణాలను పణంగా పెట్టారు. ఏకంగా మృత్యువు నోట్లో తలపెట్టారు. కేంద్రం మెడలు వంచి తెలంగాణా తెచ్చి ఇచ్చారు. అసుంటి కేసీయార్ నాయకత్వం కోసం మరో పోరాటానికి కదం తొక్కుదాం. పదండి.



## కాగడా ఎత్తి పట్టిన తొలి యోధుడతడే

తెలంగాణా ఉద్యమ ఆరంభంలో గ్రామీణతెలంగాణాలో అగ్నికణాలు భగ్గుమన్నాయి. ఉద్యమ జ్వాలలు ఎగసిపడుతున్నాయి. కానీ అప్పటికి హైదరాబాద్ -రంగారెడ్డి జిల్లాల పరిధిలో మాత్రం సెగ ఇంకా రగల్లేదు.సెటిలర్లు ఎక్కువగా ఉండడం వల్లనో..యాంత్రికమైపోయిన నగర జీవనం కావడమో కారణాలు కావచ్చుననుకుంటా. కేసీయార్ సార్ పిలుపునకు ఉమ్మడి హైదరాబాద్-రంగారెడ్డి జిల్లాల తరపున ఉద్యమ కాగడా పట్టుకుంది శంభీపూర్ రాజే. అది ఎంతో మంది యువతీ యువకులను ఉద్యమం వైపు మొగ్గు చూపేలా చేసిందని చెప్పక తప్పదు.అప్పటినుంచీ ఇప్పటి వరకు ఆ కాగడా వెలుగుతూనే ఉంది.

శంభీపూర్ రాజు, మేడ్చల్ మల్కాజగిరి జిల్లా బి.ఆర్.ఎస్. అధ్యక్షుడు, ఎమ్మెల్సీ

# ఏ రంగంలో అయినా సరే
# ప్రస్థానం అంటే మాటలు కాదు

## గులాబీ ప్రస్థానంలో పాతికేళ్ల సంబుర సమయమిది



దశాబ్ధాల నాటి తెలంగాణా ప్రజల స్వరాష్ట్ర కలను సాకారం చేసిన అద్భుత ఉద్యమానికి పునాదిగా ఉద్యమ వీరుడు కేసీయార్ స్థాపించిన తెలంగాణా రాష్ట్ర సమితి ఎన్నో ఆటు పోట్లను ఎదుర్కొని..బందూకులు తూటాల అరాచకాలను అడ్డుకుని..మృత్యువు నోట్లో తలపెట్టి అనుకున్నది సాధించిన మహావిజయాన్ని మరోసారి మననం చేసుకోవలసిన తరుణం ఇది. పదవులకోసం ఎలాంటి రాజీకైనా సిద్ధపడే నేతలే ఎక్కువగా ఉన్న దేశం మనది.మరి మలి దశతెలంగాణా



ఉద్యమానికి ఊపిరిలూదిన ధీరుడు కేసీయార్ ఏం చేశారు? తన జాతిజనుల కలను నిజం చేసేందుకు యుద్ధభేరి మోగించారు. మహాసంగ్రామాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు తనకున్న పదవిని త్యాగం చేశారు. యుద్ధశంఖారావం పూరించి యుద్ధభూమిలోకి ఉరికారు. సరిగ్గా 2001 ఏప్రిల్ 27న హైదరాబాద్ లోని జలదృశ్యం వేదికగా తెలంగాణా రాష్ట్ర సమితి పేరిట ఉద్యమ పార్టీకి శ్రీకారం చుట్టారు. అశేషంగా తరలి వచ్చిన ప్రజలను



ఉద్దేశించి కేసీయార్ ఒక్కటే అన్నారు. తెలంగాణా ఉద్యమం నుంచి నేను ఒక్క అడుగు పక్కకు వేసినా నన్ను రాళ్లతో కొట్టి చంపండి అని భీష్మ ప్రతిజ్ఞ చేశారు. ఆ క్షణమే ఉద్యమానికి అంకితమయ్యారు.








# బక్కోడు ఏం చేస్తాడులే అని వెటకారాలాడారు

## పెద్ద పార్టీలకు చుక్కలు చూపించి సత్తా చాటాడు

తెలంగాణా రాష్ట్ర సమితి స్థాపించిన కొత్తలో చాలా మంది వెటకారాలాడారు. బక్కప్రాణి చిన్న పార్టీ పెట్టి ఏం చేస్తాడు? ఎన్నాళ్లు చేస్తాడు? నాలుగు రోజులు ఒర్లుతాడు ఆ తర్వాత మళ్లీ రాజకీయ ఉద్యోగం చూసుకుంటాడు అన్నారు. తమ అనుకూల మీడియాల్లో వ్యతిరేక ప్రచారాలూ చేయించారు. సింహం వేటకు వెళ్లేముందు ఒక్క అడుగు వెనక్కి వేసి ఆ తర్వాత నాలుగడుగులు ముందుకు ఉరుకుతుంది. పంజా విసిరి ప్రత్యర్థికి చుక్కలు చూపిస్తుంది. ఉద్యమ సింహం కేసీయార్ అదే చేశారు. ముందుగా స్థానిక సంస్థల ఎన్నికల్లో టి.ఆర్.ఎస్. ను బరిలో దించారు. రాజకీయ ప్రత్యర్థుల కళ్లు బైర్లు కమ్మాయి. జెడ్పీటీసీ ఎంపీటీసీ ఎన్నికల్లో తిరుగులేని విజయాలు సాధించే సరికి పెద్ద పార్టీల నాయకత్వాల్లో కంగారు మొదలైంది.



## తెలంగాణా సాధనకోసం

# అనితర సాధ్యమైన వ్యూహాలు

### పదవులను గడ్డిపోచల్లా వదులుకుని ఉద్యమానికి జవసత్వాలు

ఇక ఆ తర్వాత 2004 ఎన్నికలొచ్చాయి. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్సే హస్తిన నుంచి దిగి వచ్చి గులాబీ బాస్ తో పొత్తుకు చేతులు చాచింది. తెలంగాణా సాధించుకోవాలంటే కేంద్రంలో అధికారంలో ఉండే పార్టీల సహకారం తప్పనిసరి. అందుకే కేసీయార్ ఇష్టం లేకపోయినా తెలంగాణా కోసం కాంగ్రెస్ తో పొత్తుకు ఒప్పుకున్నారు.



తెలంగాణా సాధించుకోవడం కోసం అవసరమైతే బొంత పురుగును కూడా ముద్దు పెట్టుకుంటానని ఆ సందర్భంలోనే కేసీయార్ అన్నారు. కాంగ్రెస్ తో పొత్తుకు కండిషన్ కూడా పెట్టారు కేసీయార్. తెలంగాణా




రాష్ట్రాన్ని ఇస్తామని ఉమ్మడి మేనిఫెస్టోలో ప్రకటించాలని సూచించారు కేసీయార్. దానికి కాంగ్రెస్ హైకమాండ్ ఒప్పుకున్న తర్వాతనే పొత్తు గురించిన ప్రకటన చేశారు కేసీయార్. టి.ఆర్.ఎస్. తో పొత్తు పుణ్యమా అని తెలంగాణా లో కాంగ్రెస్ పంట పండింది. మొత్తం మీద రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. అయితే ఎన్నికల్లో ఇచ్చిన హామీని కాంగ్రెస్ తుంగలో తొక్కింది. కాంగ్రెస్ వైఖరితో విసిగి వేసారిన కేసీయార్ కేంద్ర మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వదులుకున్నారు.రాష్ట్రంలో తమ పార్టీ మంత్రుల చేత ఎమ్మెల్యేల చేత రాజీనామాలు చేయించారు.








ఉప ఎన్నికల్లో తిరుగులేని విజయాలు సాధించి కాంగ్రెస్ కు దిమ్మతిరిగే షాకిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణా ఉద్యమాన్ని వేగంగా విస్తరించారు కేసీయార్. ఊరూ వాడా కేసీయార్ వెన్నంటే నిలిచింది. ఉద్యమ నాయకుడి పిలుపుకు స్పందించింది. జనం పిడికిళ్లు బిగించారు. ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారు. ఈ ఉద్యమ సెగ కాంగ్రెస్ నాయకత్వం వెన్నులో చలి పుట్టించింది.2009 ఎన్నికల్లో మహాకూటమి లో భాగస్వామి అయ్యారు కేసీయార్. అయితే టిడిపి, కమ్యూనిస్టు పార్టీల నుండి క్షేత్ర స్థాయిలో సరియైన సహకారం అందకపోవడం..టిడిపి కోవర్ట్ ఆపరేషన్ల కారణంగా టి.ఆర్.ఎస్. నష్టపోయింది. అయితే కేసీయార్ కు కావల్సింది చట్టసభల్లో సీట్లు మంత్రి వర్గాల్లో పదవులు కాదు కదా. తెలంగాణా సాధించుకోవడమే తన లక్ష్యం. ఆ దిశగా ఉద్యమ ఉధృతిని మరింతగా పెంచారు.

Sandesh tv
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in

తెలంగాణా ఇస్తామన్న కాంగ్రెస్ నాన్చుడు ధోరణి అవలంభించింది. సహనానికి కూడా ఓ హద్దుంటుంది. సెగ తగిలితే కానీ కాంగ్రెస్ దిగిరాదని భావించిన కేసీయార్ తన ప్రాణాలనే ఉద్యమంకోసం పణంగా పెట్టడానికి రెడీ అయిపోయారు. ఆమరణ దీక్షకు పూనుకున్నారు. ఆయన దీక్ష ప్రారంభించగానే తెలంగాణా అంతా



# మృత్యువు నోట్లో తలపెట్టి...తెలంగాణా లక్ష్యాన్ని ఒడిసి పట్టి

## కోట్లాది మంది తెలంగాణా ప్రజల కళ్లల్లో కాంతులు నింపిన కార్యసాధకుడు



కదిలొచ్చింది. తెలంగాణా సాధించుకు తీరాలన్న కసి పెరిగింది. సొంత రాష్ట్రం కోసం భూమి పుత్రుడు కేసీయార్ చేపట్టిన దీక్షకు ప్రతీ ఒక్కరూ సంఘీభావం వ్యక్తం చేశారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ సమాచారం తెప్పించుకుంటోన్న సోనియా గాంధీలో కంగారు రెట్టింపయ్యింది. ఇక ఆలస్యం చేయడానికి వీల్లేదని డిసైడయ్యారు. 2009 డిసెంబరు 9 న అర్ధరాత్రి వేళ అప్పటి హోంమంత్రి చిదంబరం చేత తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ మొదలైందని ప్రకటన చేయించింది కేంద్ర ప్రభుత్వం. కేసీయార్ చేత దీక్ష విరమింప జేశారు. అది కేసీయార్ సాధించిన అతి పెద్ద విజయం.

మలి దశ ఉద్యమంలో కీలక ఘట్టం. ప్రతీ తెలంగాణా పౌరుడి జీవితంలో మర్చిపోలేని మధుర ఘట్టం.




ప్రకటన అయితే చేశారు కానీ మళ్లీ వాయిదాలపై వాయిదాలు వేస్తూ కమిటీలపై కమిటీలు వేస్తూ కొత్త గేమ్ మొదలు పెట్టింది కాంగ్రెస్. జాతీయ పార్టీలు ఇలాగే చేస్తాయని తెలిసిన కేసీయార్ ఉద్యమానికి మరింత ఊపు తెచ్చారు. దూకుడు పెంచారు. కేసీయార్ పిలుపుతో యావత్ తెలంగాణా సమాజంలో కదలిక వచ్చింది. సకల జనులు సమ్మె సైరన్ మోగించారు. విద్యార్థులు మిలియన్ మార్చ్ కు కదం తొక్కారు. వివిధ రంగాల ఉద్యోగులు సింహాలై గర్జించారు.

ఎక్కడికక్కడ ఆందోళనలు తీవ్రతరం చేశారు. వంటా వార్పూతో తెలంగాణా సమాజం అంతా వీధుల్లోకి వచ్చింది. ఈ వేడి ఢిల్లీ పాలకులకు చెమటలు పట్టించింది. 2014 ఎన్నికలకు కొద్ది వారాల ముందు పార్లమెంటులో తెలంగాణా బిల్లు ఆమోదం పొందింది. దానికి కాంగ్రెస్ తో పాటు బిజెపి కూడా మద్దతు ఇవ్వక తప్పలేదు. బిల్లు ఆమోదంతో 2014 జూన్ 2న తెలంగాణా రాష్ట్రం అవతరించింది.

1952లో ముల్కీ ఉద్యమం జరిగింది. చాలా ఉధృతంగా జరిగింది కొందరు ఉద్యమకారులు ప్రాణాలు అర్పించారు.1969లో జై తెలంగాణా ఉద్యమం ఉధృతంగా సాగింది. ఆ ఉద్యమాన్ని అణచివేయడానికి అప్పటి కాంగ్రెస్ పాలకులు దుర్మార్గంగా వ్యవహరించారు. పోలీసులను రంగంలోకి దింపి నిర్దాక్షిణ్యంగా కాల్పులు జరిపించారు. ఆ ఉద్యమంలో కాంగ్రెస్ దాష్టీకానికి 369 మంది తెలంగాణా ప్రజల ప్రాణాలు గాల్లో కలిశాయి. తెలంగాణా ఉద్యమ చరిత్రలో నెత్తుటితో తడిసిన అధ్యాయం అది. మలి దశలో 2001లో కేసీయార్ నాయకత్వంలో మొదలైన ఉద్యమం ఎక్కువ ప్రాణ నష్టం జరక్కుండా గాంధేయ మార్గంలో ఉద్యమాన్ని ముందుకు నడిపారు కేసీయార్. అహింసాయుధంతోనే అనుకున్నది సాధించి తెలంగాణా జాతిపితగా అవతరించారు.





### పోరుగడ్డ పొగరు చూసి

# ఢిల్లీ గద్దె తలవంచింది

**దశాబ్ధాల కలను సాకారం చేసుకుని కోటిరతనాల వీణ మెరిసింది**

కుట్రలు చేసేవాళ్లు చేశారు. కుతంత్రాలు చేసేవాళ్లు పన్నాగాలు పన్నారు. తెలంగాణా వ్యతిరేకులు మోకాలడ్డే ప్రయత్నాలు చేశారు. అన్ని కుట్రలను భగ్నం చేస్తూ ఉద్యమ సూర్యుడు కేసీయార్ కేంద్రం మెడలు వంచి జాతీయ పార్టీలను మెట్లు దించి అనుకున్న లక్ష్యాన్ని సాధించాడు. దశాబ్ధాల నాటి కల నెరవేరిన రోజున తెలంగాణాలో దీపావళి పండగే జరిగింది. ప్రతీ పట్టణం..ప్రతీ పల్లె..ఊరూ వాడా..ప్రతీ ఇంటా సంబు రాలే సంబు రాలు. అంతటా ఒకే నినాదం. జై తెలం గాణ. జై కేసీ యార్. ఎందుకంటే తెలంగాణా సాధించుకోవడం కోసం తన ప్రాణాలను పణంగా పెట్టిన త్యాగ మూర్తి.. సాహసి కేసీయార్. అందుకోసం తన పదవులు వదులుకున్నాడు. ఏటికి ఎదురీదాడు. పాలక పక్షాల కక్షసాధింపు రాజకీయాలు భరించాడు. కేసులు జైళ్లు ఉద్యమకారులను నరకయాతన పెడితే గర్జించాడు. మొత్తానికి పై చేయి సాధించి తెలంగాణా నిజం చేసుకుని సగర్వంగా నవ్వాడు. ఆ నవ్వులో తెలంగాణా విజయ గర్వం ఉంది. ఆ నవ్వులో నిజాయితీని మించిన మెరుపు ఉంది. తెలంగాణా రావడంతోనే ఇంటింటా కేసీయార్ ఆత్మబంధువైపోయాడు. తెలంగాణా ప్రజలు తమ జాతిపితగా కేసీయార్ ను గుండెల్లో పెట్టుకున్నారు.








# కొట్లాడి తెలంగాణా సాధించుకున్నాడు

## బంగారు తెలంగాణాకు బాటలు వేశాడు

మహాభారతంలో పాండవులు ధర్మానికి కట్టుబడి 14 ఏళ్ల పాటు అజ్ఞాత వాసానికి వెళ్లారు.రామాయణంలో శ్రీరామ చంద్రుడు తండ్రి మాటకు తలవంచి 14 ఏళ్ల పాటు వనవాసానికి వెళ్లాడు.అటు పాండవులూ..ఇటు శ్రీరాముడూ కూడా రాజభోగాలు వదులుకుని కష్టాలను చిరునవ్వుతో స్వీకరించి ముందుకు కదిలారు.ఉమ్మడి ఏపీలో ఎన్నో గోసలు పడ్డ తెలంగాణా ప్రజల కష్టాలు కడతేర్చడానికి 2001లో మలిదశ తెలంగాణా ఉద్యమానికి శంఖారావం చేశాడు కేసీయార్. పాండవులు, రామలక్ష్మణుల మాదిరిగానే 14 ఏళ్ల పాటు పదవులకు అధికారానికీ దూరంగా ఉండి జనారణ్య వాసం చేశాడు. మహోద్యమానికి ఊపిరిలూదాడు. 14ఏళ్ల తర్వాత తెలంగాణా సాధించుకుని విజయకేతనం ఎగరేశాడు. ఆ జెండాయే గులాబీ జెండా.తెలంగాణా అయితే వచ్చింది. దాంతోనే అంతా అయిపోయిందా అంటే లేదు.వచ్చిన తెలంగాణా ఎలా ఉంది? అణువణువూ ఉమ్మడి పాలన చేసిన గాయాలతో సతమతమవుతూ ఉంది. అభివృద్ధి అన్నదే లేదు. ఎన్నో వివక్షలు. విజన్ లేని ఉమ్మడి పాలకుల నిర్లక్ష్యంతో ఉస్సూరు మంటూ ఉంది. తెలంగాణా తెచ్చుకుంటే ఇక్కడి ప్రజల జీవితాలు బాగుపడతాయనే కదా పోరాడింది. మరి సాధించుకున్న తెలంగాణాలో అందరూ బాగుండాలంటే ఏం చేయాలి? మనల్ని మనమే పాలించుకోవాలి అని గట్టిగా నిశ్చయించుకున్నాడు కేసీయార్. 2014 ఎన్నికల్లో ఒంటరి పోరాటానికి ముందుకు ఉరికాడు.



తెలంగాణా ప్రజలు చాలా వివేకంతో ఓటేశారు. గులాబీ పార్టీకి ప్రజలు పట్టం కట్టారు. ఎవరు తమ వారో ఎవరు పరాయి వారో తీర్పు ఇచ్చారు. ఎన్నికల్లో విజయం సాధించిన వెంటనే కేసీయార్ పొంగిపోలేదు.ఆ మాటకొస్తే  కాస్త ఆందోళగానే ఉన్నాడు. ఎందుకంటే ఏమీ లేని తెలంగాణాని బంగారు తెలంగాణా



చేసుకోవాలి. నీళ్లు నిధులు నియామకాలకోసం ఉద్యమించాం.. వాటి విషయంలో ప్రణాళికాబద్ధంగా అడుగులు వేయాలి. కొత్త రాష్ట్రం. ఆచితూచి అడుగులు వేయాలి. తెలంగాణాను అన్నింటా  అగ్రగామిగా నిలబెట్టాలి. అది అంత తేలిక కాదు. అలాగని అసాధ్యం




కానే కాదు. కాకపోతే దానికోసం అహోరాత్రులూ శ్రమించక తప్పదని కేసీయార్ కు తెలుసు. 14 ఏళ్ల పాటు ఉద్యమానికి జీవితాన్ని అంకితం చేసిన కేసీయార్   ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తెలంగాణా అభివృద్ధికోసం తన జీవితాన్ని అంకితం చేశారు.

# చిమ్మ చీకట్లు..కరెంటు వెతలతో వేసవిలో పరిశ్రమలకు తాళాలు

## ఆకలి కేకలు.. వ్యవసాయానికి సాయం లేక రైతుల ఆత్మహత్యలు




కేసీయార్ ముఖ్యమంత్రి అయ్యే నాటికి తెలంగాణాలో పరిస్థితి ఎలా ఉంది?అప్పటి వరకు చాలా భయానక పరిస్థితులు. హైదరాబాద్ నగరంలోనే మూడు నాలుగు రోజులకోసారి తాగునీరు.నీళ్లకోసం వీధుల్లో వాటర్ ట్యాంకుల వద్ద యుద్ధాలు.వేసవి వచ్చిందంటే రోజులో సగం రోజు కరెంటు లేక చీకట్లో జీవితాలు.విద్యుత్ కోతలతో పరిశ్రమలకు బలవంతపు తాళాలు. ఉపాధి లేక కార్మికుల ఆకలి కేకలు.కరెంట్ రాక



బోర్లలో నీళ్లు లేక వేసిన పంటలు ఎండిపోయి వ్యవసాయం గిట్టుబాటు కాక రైతుల గోస.చేసిన అప్పులు తీర్చలేక పురుగు మందులు తాగో..ఉరేసుకునో రైతుల ఆత్మహత్యలు.పాలమూరు వంటి జిల్లాల పేదలయితే వ్యవసాయ పనులు కూడా దొరక్క వలసలు పోయేవారు. భవన నిర్మాణ కూలీల అవతారం ఎత్తి దుర్భర జీవితాలు గడిపేవారు.ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణాకంటూ ప్రత్యేక నీటి పారుదల ప్రాజెక్టులపై దృష్టి సారించకపోవడంతో అరకొర పంటలు. నెర్రెలు వారిన భూములు. అయిదు పది వేల రూపాయలకే ఎకరా పొలాన్ని అమ్ముకునే దయనీయ పరిస్థితి. వీటన్నింటినీ కూడా ఉమ్మడి రాష్ట్రంలో పాలకపక్షంలో ఉన్నప్పుడే కేసీయార్ గమనించారు. ఎన్నో సార్లు శాసన సభలో మొత్తుకున్నా నాటి పాలకులు పట్టించుకోలేదు. ఈ అన్యాయాన్ని సహించలేకనే కదా ఆయన ఉద్యమానికి ఉరికింది. ఇపుడు తానే ముఖ్యమంత్రి అయ్యారు. తానే విధాన నిర్ణయాలు తీసుకోవలసిన కుర్చీలో ఉన్నారు. ఏం చేయాలి? కోటిరతనాల వీణ .. తెలంగాణాకు కొత్త ఊపు ఇవ్వాలి. బంగారు తెలంగాణాగా మార్చుకుని జాతిజనుల రుణం తీర్చుకోవాలి. ఇదే అనుకున్నాడు కేసీయార్.





# కాళేశ్వరంతో జలకళ సృష్టించాడు

## పాలమూరును కోనసీమకు పెద్దమ్మను చేశాడు



గులాబీ ప్రభుత్వం రాగానే కేసీయార్ కీలక రంగాలపై దృష్టి సారించారు. ముందుగా నీళ్లకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చాడు. ఇంటింటికీ తాగు నీరు..ప్రతీ పొలానికి సాగు నీరు అందించాలన్న భగీరథ యత్నంతో నిర్ణయాలు తీసుకున్నారు. ఖర్చుకు వెనకాడకుండా సాగునీటి ప్రాజెక్టుల పనులను పరుగులు పెట్టించేందుకు ప్రణాలికలు రూపొందించి వాటిని నిక్కచ్చిగా అమలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి యావత్ భారత దేశంఆశ్చర్యపోయేలా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో వేలాది ఎకరాల భూములను ఆకుపచ్చబంగారంగా మార్చేశారు. ఒకప్పుడు కరవు రక్కసికి పుట్టినిల్లుగా కునారిల్లిన పాలమూరు జిల్లాను ఆకుపచ్చ పొలాలతో నింపేశారు. చాలా కాలం తర్వాత పాలమూరు చూసిన తెలంగాణా ప్రజలే మనం పాలమూరు వచ్చామా కోనసీమ వచ్చామా అని కళ్లు నులుముకుని మరీ ఆశ్చర్యంగా చూశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న విద్యుత్ కోతలను పూర్తిగా మాయం చేశాడు. నిరాటంక విద్యుత్ సరఫరాతో పంటలు అద్భుతంగా పండాయి. తెలంగాణా దేశానికే అన్నపూర్ణ అయ్యింది. వరి సాగులోనూ ఉత్పత్తిలోనే తెలంగాణా నంబర్ వన్ గా నిలిచింది. పంటల విస్తీర్ణం పెరగడంతో పాలమూరు పేదల వలసలు ఆగాయి. పై పెచ్చు ఇతర రాష్ట్రాల రైతు కూలీలు పాలమూరు వలస వచ్చే పరిస్థితులు నెలకొనేలా చేశారు.



365 రోజులూ రోజులో 24 గంటలూ విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయాలూ లేకుండా నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందడంతో పరిశ్రమలు దూసుకుపోయాయి. పదేళ్ల కేసీయార్ పాలనలో అంతర్జాతీయ స్థాయి సంస్థలు హైదరాబాద్ లో పరిశ్రమలను నెలకొల్పాయి. పెట్టుబడులకు తెలంగాణాను



# పారిశ్రామిక ప్రగతిలో ప్రపంచ పటంపై తెలంగాణ

## హైదరాబాద్ వైపు చూస్తోన్న బహుళజాతి సంస్థలు

స్వర్గధామంగా మలిచారు కేసీయార్. ఆ విజనే పారిశ్రామిక వేత్తలకు తెలంగాణాపై నమ్మకం పెంచాయి. ఫార్మా రంగం ఎవరూ హించనంతగా విస్తరించింది. కరోనా సమయంలో భారత దేశం గర్వించేలా వ్యాక్సీన్ ఉత్పత్తిలో అద్భుతం సాధించిన భారత్ బయోటెక్ వంటి ఫార్మా పరిశ్రమలకు కేసీయార్ ప్రభుత్వమే ఎంతో తోడ్పాలును అందించింది.బల్క్ డ్రగ్స్ ఉత్పత్తిలో ప్రపంచంలోనే హైదరాబాద్ నంబర్ వన్ అయ్యింది కూడా కేసీయార్ హయాంలోనే.






ఇక వివిధ దేశాలకు చెందిన హార్డ్ వేర్ కంపెనీలు హైదరాబాద్ కు తరలి వచ్చాయి. పారిశ్రామిక ప్రగతి ఊహించిన వేగంతో పరుగులు తీయడంతో ఉపాధి అవకాశాలు ఆ స్థాయి లోనే పెరిగాయి. దేశంలోని నిరు ద్యోగ యువత ఉద్యోగం కోసం హైద రాబాద్ వైపే చూడాల్సిన పరిస్థి తులు నెలకొన్నాయంటే అది పదేళ్ల బి.ఆర్.ఎస్. పాలనలో కేసీయార్ అనుసరించిన పారిశ్రామిక విధానాలూ రాయితీలే కారణమంటున్నారు నిపుణులు.



# రైతు రాజ్యాన్ని తెచ్చిన

# రైతు కేసీఆర్

## ఏటా సాగుకు పెట్టుబడిని ఇచ్చిన రైతు బంధు

ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఎంతో మంది ముఖ్యమంత్రులు వచ్చారు వెళ్లారు.రైతు కన్నీటిని అర్థం చేసుకోవడంలో ఎవ్వరూ విజయవంతం కాలేదు. అసలా ప్రయత్నమే జరగలేదు. ఎందుకంటే రైతు కష్టం అర్థం కావాలంటే వ్యవసాయం గురించి తెలియాలి. అది రైతు బిడ్డకు మాత్రమే తెలుస్తుంది.స్వయానా రైతే ముఖ్యమంత్రి హోదాలో ఉంటే ఇక రైతులకు రాజయోగం కాక




ఇంకేమిటి? కేసీయార్ ముఖ్యమంత్రి కాగానే మును ముందుగా రైతుల కళ్లల్లో ఆనందాల సాగు చేశారు. నీటి ప్రాజెక్టులతో నీటికి పొలాల బాట పరవడమే కాదు..విత్తనం నాటిన దగ్గర నుంచి పంట చేతికొచ్చే వరకు ప్రతీ దశలోనూ అడుగడుగునా రైతుకు అండగా ఉండాల్సిందేనని ముఖ్యమంత్రి హోదాలో కేసీయార్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.



రైతు బాగుండాలంటే వ్యవసాయం పండగ కావాలి. అపుడే రైతు సంతోషంగా ఉంటాడు. వ్యవసాయం పండగ ఎప్పుడవుతుంది? ఏ రైతుకైనా వ్యవసాయం చేయాలంటే పెట్టుబడి ఉండాలి. రైతుల చేతుల్లో డబ్బులు ఉండవు. అందుకే వ్యవసాయానికి వడ్డీలపై వడ్డీలు కట్టి అప్పులు తెచ్చుకుంటారు. వారు రెక్కలు ముక్కలు చేసుకుని పండించిన పంటను అమ్ముకుంటే సింహభాగం ఆ అప్పులకే పోతుంది. రైతు కష్టానికి ఏ మాత్రం గిట్టుబాటు రాదు. ఇక ఏటా ప్రకృతి వైపరీత్యాలు ఉండనే ఉన్నాయి. అవి పంటను ఎత్తుకుపోతే అప్పులు తీర్చలేక రైతులకు ఆత్మహత్యలే శరణ్యాలవుతున్నాయి. ఈ దుస్థితి ఉండకూడదనే కేసీయార్ రైతు బంధు పథకాన్ని తెచ్చారు. ఏటా ఎకరానికి అయిదు వేల చొప్పున ఖరీఫ్ రబీ సీజన్ లకు కలిపి ఎకరాకు పది వేల చొప్పున పెట్టుబడిగా అందించారు. 2018లో కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజక వర్గం శాలపల్లి లో ఇందిరా నగర్ వద్ద కేసీయార్ ఈ పథకానికి శ్రీకారం చుట్టారు.



ధర్మరాజు పల్లి వాసులు ముందుగా రైతు బంధు చెక్కులను కేసీయార్ చేతుల మీదుగా అందుకుని మురిసిపోయారు. రైతు బంధు పథకం తో రైతుల్లో ఆనందం రెట్టింపు అయ్యింది. వ్యవసాయం దూసుకుపోయింది. దేశంలోనే తెలంగాణా అన్నపూర్ణగా అవతరించింది. వరి ధాన్యం సాగులో పంజాబ్, ఆంధ్ర ప్రదేశ్ లను మించి తెలంగాణ కొత్త రికార్డులు సృష్టించింది. 2023 ఎన్నికల వరకు కేసీయార్ హయాంలో మొత్తం 72910 కోట్ల రూపాయల మొత్తాన్ని రైతు బంధు పథకానికి వెచ్చించారు. రైతుల ఖాతాల్లో నేరుగా వాటిని జమ చేయడంతో దళారుల బెడద లేకుండా పోయింది.కమిషన్ల సమస్యా లేదు. ఇంత పారదర్శకంగా ఇంతటి పెద్ద పథకాన్ని అమలు చేసిన ప్రభుత్వం దేశంలోనే మరొకటి లేదంటే అతిశయోక్తి కాదు.



# దళితుల్లో సాధికారతకు కేసీయార్ వినూత్న పథకం

## దళిత బంధు పథకం ఓ అద్భుతమని కొనియాడిన నీతి అయోగ్



సమాజంలో తరాల తరబడి అణచివేతకు గురై ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా వెనకబడిపోయి ఉన్న అట్టగుడుగు వర్గాలు తమ కాళ్లపై తాము నిలబడాలంటే ప్రభుత్వం చేయూతనందించక తప్పదు. అది పాలకుల బాధ్యత. అయితే రాష్ట్రాన్ని ఏలిన వివిధ ప్రభుత్వాలు ఈ దిశగా పెద్ద ఆలోచనలు చేయలేదనే చెప్పాలి. సామాజిక విప్లవంపై స్పష్టమైన అవగాహన కలిగిన నాయకుడు కేసీయార్. అందుకే తాను ముఖ్యమంత్రి అయిన తర్వాత సమాజంలో ఏళ్ల తరబడి అన్యాయానికి గురైన వర్గాల అభ్యున్నతికి అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చారు. ఆ క్రమంలోనే దళితుల్లో సాధికారత పెంచి వారిని ఆర్థికంగా నిలదొక్కుకోవడమే కాకుండా రక రకాల వ్యాపారాల్లో వారు రాణించేలా ఓ పథకం ఉండాలని అనుకున్నారు కేసీయార్.









దళిత బంధు పథకంలో ఎస్సీ వర్గానికి చెందిన కుటుంబాలను వారి అర్హతలను బట్టి ఎంపిక చేస్తారు. ఒక్కో కుటుంబానికి పది లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తారు. ఆ మొత్తంతో ఆ దళిత కుటుంబం ఏదో ఒక వ్యాపారమో స్వయం ఉపాధో పొందేందుకు అద్భుతమైన అవకాశం దక్కుతుంది. ఈ పథకాన్ని హుజూరాబాద్ నియోజక వర్గం 2021 సెప్టెంబరులో పైలట్ ప్రాజెక్ట్ గా ప్రారంభించారు కేసీయార్. ప్రారంభ సమయంలోనే 14,400 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి పది లక్షల రూపాయల చొప్పున నిధులను వారి ఖాతాల్లో జమ చేశారు. పదేళ్ల పాలనలో దళిత బంధు పథకం కింద వేలాది కోట్లు పంపిణీ చేసిన ఘనత కేసీయార్ దే. ఈ పథకం ద్వారా వేలాది దళిత కుటుంబాలు అద్భుత



విజయాలు సాధించాయి. రక రకాల వ్యాపారాలు, సేవల నిర్వహణ ద్వారా తాము ఉపాధి పొందడమే కాకుండా మరి కొంతమందికి తామే ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగారు. చాలా మంది దళితుల జీవితాలు ఈ పథకం ద్వారా మెరిశాయి. దళిత బంధు పథకం ఎన్నో విజయగాథలకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచింది.



# పేదోడి ఇంద్రభవనం

## కేసీయార్ మనసులో పుట్టిన డబుల్ బెడ్ రూం పథకం



సగటు మనిషికి ఏం కావాలి? కూడు గూడు ఉండాలి. ఇవి రెండూ ఉంటే బతుకు బండి కాస్త అయినా మర్యాదగా సాగిపోతుంది. కాకపోతే స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు దాటినా మెజారిటీ ప్రజలు పేదరికంలోనే మగ్గుతున్నారు.పూటకి నాలుగు మెతుకులు దొరకడమే గగనం. ఇక సొంత ఇంటి గురించిన ఆలోచన కూడా మనసులోకి రాదు. లక్షలాది జీవితాలు ప్లాట్ ఫారాలపైనా పూరి గుడిసెల్లోనూ మగ్గిపోతున్న దేశం మనది. ఈ దుస్థితి కేసీయార్ ను బాగా కలచి వేసింది. సొంత ఇల్లు ఉండాలని ప్రతీ ఒక్కరికీ ఉంటుంది. గతంలో వివిధ రాజ కీయ పార్టీలు ఓట్ బ్యాంక్ రాజకీయాల్లో భాగంగా తమని గెలిపిస్తే సొంతిల్లు ఇస్తామని ప్రలోభ పెట్టేవి. గరీబీ హఠావో అన్న నినాదాన్ని వినిపించిన కాంగ్రెస్ పార్టీయే దేశాన్ని ఎక్కువ కాలం పాలించింది. అటువంటి కాంగ్రెస్ పార్టీ పేదలకు కట్టించిన ఇళ్లేంటో తెలుసా. ఒక్క గదే ఇల్లు. అంటే ఒకే ఒక గదిలోనే కుటుంబం కుటుంబం అంతా ఇరుకిరుకుగా నివసించాలి.దీనికి ఇందిరమ్మ ఇళ్లని పేరు కూడా పెట్టుకున్నారు. ఇది కేసీయార్ కు నచ్చలేదు. పేదవాళ్లకు కూడా ఆత్మగౌరవం.. ఆత్మాభిమానం ఉంటాయి కదా? మరి అటువంటి పేదలకు గర్వంగా చెప్పుకునేలా ఇల్లు ఉండకపోతే ఎలాగ? అని ప్రశ్నించిన కేసీయార్ డబుల్ బెడ్ రూం ఇళ్ల పథకానికి రూపకల్పన చేశారు. మొదట్లో ఈ పథకం గురించి చెబితే అందరూ అవాకులు చవా కులు పేలారు. ఇది కాగితాలకే పరిమితం అవుతుందని వెటకారాలాడారు. ప్రజలను మోసం చేయడానికే ఈ హామీ ఇస్తున్నారని విపక్షాలు విష ప్రచారం చేశాయి. అయితే కేసీయార్ వీటిని పట్టించుకోలేదు.

డబుల్ బెడ్ రూం ఇల్లంటే మధ్యతరగతి ప్రజలు దర్జాగా నివసించే డబుల్ బెడ్ రూం ఇళ్ల మాదిరిగానే అంతే దర్జాగా ఉండాలని  నిర్ణయించారు. దానికి తగ్గట్లే డిజైన్ చేయించారు. అధికారులను పిలిపించి ఈ పథకానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. దగ్గరుండి ఇల్ల డిజైన్ పరిశీలించారు. 2015 అక్టోబరు నెలలో ఈ అద్భుత పథకానికి కేసీయార్ శ్రీకారం చుట్టారు. పైలట్ ప్రాజెక్ట్ ను 2016 మార్చ్ లో ఎర్రవల్లిలో నిర్మించారు. ఇంచుమించు ఆరు లక్షల డబుల్ బెడ్ రూం ఇళ్లను నిర్మించాలని కేసీయార్ నిర్ణయించారు. ఆ తర్వాత దీన్ని ఒక నిరంతర ప్రక్రియగా కొనసాగించి ఇల్లు లేని పేద అంటూ ఎవరూ ఉండకుండా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.నిర్మాణాలు జరుపుకునే సమయంలో స్వయంగా వాటి  నాణ్యతల తీరును అధికారులను అడిగి తెలుసుకునేవారు. అలా లక్షలాది డబుల్ బెడ్ రూం ఇళ్లను నిర్మించి  పంపిణీకి సిద్ధం చేశారు. వేలాది మంది లబ్ధిదారులు తమకు కేటాయించిన ఇళ్లల్లో హాయిగా ఉంటున్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్లను చూసిన విపక్షాల గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి. అధికారంలోకి రావాలంటే ఇలాంటి హామీని ఇచ్చి పేదలను ప్రలోభ పెట్టాల్సిందేనని కాంగ్రెస్ నాయకత్వం 2023 ఎన్నికల సమయంలో అనుకుంది. దాన్నే మేనిఫెస్టోలో పెట్టింది.









# ఆడపడుచులకే అగ్రతాంబూలం
# మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

**ఆడబిడ్డ పుడితే చాలు ఆముదం తాగినట్లు మొహం పెట్టే వాళ్లు చాలా మంది ఉన్నారు. ఆడ బిడ్డ పుట్టడమంటే లక్ష్మీదేవి ఇంటికి నడిచొచ్చినట్లే అని నమ్మేవాళ్లూ ఉన్న లోకం ఇది. కేసీయార్ కు మహిళా పక్షపాతం ఎక్కువే అని చెప్పక తప్పదు. ఆడ బిడ్డ పుట్టింది లగాయితు అమ్మాయిని బడికి పంపించి చదివించడం మంచి చదువులు చదివిన వారికి ఉద్యోగాలు కల్పించడం ఉద్యోగాలు వచ్చాక మంచి అబ్బాయిని చూసి పెళ్లిళ్లు చేసుకుంటే వారికి ఆర్థికంగా సాయం అందించడం..పెళ్లి కాగానే వారు నివసించడానికి డబుల్ బెడ్ రూం ఇళ్ల పథకాన్ని అమలు చేయడం..**

వయసు మీద పడి మహిళలు వృద్ధులు కాగానే వృద్ధాప్యపు పింఛన్లు అందించడం ఇలా మహిళల జీవితంలో అడుగడుగునా ఏదో ఒక సాయాన్ని అందిస్తూ తన పదేళ్ల పాలనలో కేసీయార్ తెలంగాణాను దేశానికే ఆదర్శంగా నిలబెట్టారు.గర్భిణీలకు పౌష్టికాహారంతో కూడిన కేసీయార్ కిట్ తో పాటు ప్రసవం కాగానే 13 వేల రూపాయలు అందించారు. కార్పొరేట్ విద్యాసంస్థలను తలదన్నేలా తీర్చి దిద్దిన గురుకుల పాఠశాలలు బాలికలకోసం ప్రత్యేకం. దైనందిన జీవితంలో అమ్మాయిలకు అనుక్షణం అడుగడుగునా రక్షణ కవచంలా ఉండేలా షీటీమ్స్ ను ఏర్పాటు చేశారు. ప్రతిభావంతులై తమ కాళ్లమీద తాము నిలబడాలనుకునే మహిళా విద్యావేత్తలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చి దిద్దేందుకు వి-హబ్ ఏర్పాటు చేశారు.స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం





రిజర్వేషన్లు అమలు చేశారు. మార్కెట్ కమిటీల్లో మహిళలకు 33శాతం పదవులు కేటాయించారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఆడపడుచుల కోసం కేసీయార్ చాలా చేశారు. అయితే ఇంకా చాలా చేయాలని అనేవారు.

# పాలనలో మానవతా దృక్పథం



అధికారం రావడం అంటే బాధ్యత పెరగడం అన్నది కేసీయార్ సిద్ధాంతం. పదవులన్నవి చుట్టూరా ఉన్న సమాజానికి పనికిరాకపోతే అవి గడ్డిపోచలకన్నా హీనమని ఆయన అంటారు. అందుకే కోట్లాది మంది ప్రజలు ఆశీర్వదించి రెండు సార్లు ముఖ్యమంత్రిని చేస్తే.. అధికారాన్ని చూసి ఆయన ఆనందించలేదు. చేతిలో ఉన్న అధికారంతో అన్ని వర్గాల ప్రజలకు ఏం చేయగలనా అని మాత్రమే ఆలోచించారు. తీసుకునే ప్రతీ నిర్ణయంలో మానవతా దృక్పథాన్ని జోడించారు. అందుకే ఆయన అధికారంలోకి రాక ముందు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో 200రూపాయలు ఉండే వృద్ధాప్యపు పింఛన్లను ఏకంగా 2016 రూపాయలకు పెంచారు. దివ్యాంగుల పింఛన్లను 4016 చేశారు. ఏ ఆరోగ్య సమస్య వచ్చినా పేదలు ఆసుపత్రులకు పోయే పరిస్థితి ఉండదు. అందుకే వైద్యాన్నే ప్రజల ముంగిటకు తీసుకు వచ్చేలా విధానాలు రూపొందించారు కేసీయార్ కంటి వెలుగు పథకంతో కళ్లల్లో కాంతులు నింపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఇబ్బడిముబ్బడిగా పెంచారు. జిల్లాల్లోని ప్రభుత్వాసుపత్రు లను సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులుగా తీర్చి దిద్దారు. వైద్య రంగంతో పాటు విద్యారంగాన్నీ మెరిపించారు. విద్యార్థులకు

## ఆపన్నులను ఆదుకునే అమృత హస్తం

మధ్యాహ్న భోజనమే కాదు బ్రేక్ ఫాస్ట్ నూ అందించే వినూత్న పథకానికి కూడా ఆయనే శ్రీకారం చుట్టారు. చదువుకున్న యువతకు ఉద్యోగాల కల్పనకు పెద్ద పీట వేశారు. ప్రపంచ



సంస్థలన్నీ హైదరాబాద్ లో పెట్టుబడులు పెట్టేలా పారిశ్రామిక విధానం రూపొందించారు. వచ్చిన కంపెనీల్లో 90 శాతంఉద్యోగాలు తెలంగాణా బిడ్డలకే దక్కేలా షరతులు పెట్టారు. ఇలా తన పాలనలో అన్ని వర్గాల ప్రజలూ హాయిగా జీవించడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ప్రభుత్వ పరంగా వాటి అమలు పకడ్బందీగా ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ క్రమంలో కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలతో పేదల ఇళ్లల్లో పెళ్లి బాజాలు మోగేలా చేశారు. నవదంపతులను చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. అందుకే కేసీయార్ పాలన అంటేనే సబ్బండ వర్గాల సంక్షేమ పాలన అయ్యింది.



# సంక్షేమంలో కేసీయార్ తో పోటీపడలేమని తెలుసు

## మాయమాటల్లో మాత్రం తమదే పై చేయని తెలుసు



పదేళ్ల పాటు సంక్షేమాన్నీ..అభివృద్ధినీ సమాంతరంగా జోడు గుర్రాల్లా ముందుకు నడిపించారు కేసీయార్. సరిగ్గా ఆసమయంలోనే 2023 ఎన్నికలు వచ్చాయి. తాను చేసిన అభివృద్ధి..సంక్షేమాలనే కేసీయార్ నమ్ముకున్నారు. అందుకే ఎన్నికల ప్రచారంలో ప్రజలకు మాయ మటలు చెప్పలేదు. ఆచరణ సాధ్యం కాని హామీ ఒక్కటి కూడా ఇవ్వలేదు. కాకపోతే మరోసారి బి.ఆర్.ఎస్. ప్రభుత్వం వస్తే తాను గాడిలో పెట్టిన తెలంగాణాను మరింత ప్రగతి బాటలో పరుగులు పెట్టించవచ్చుననే ఆయన అనుకున్నారు.







పదేళ్లుగా కొనసాగించిన అభివృద్ధిని తారాస్థాయికి తీసుకుపోవాలని ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. తెలంగాణాలో నిరుద్యోగం అన్నదే లేకుండా చేయాలనుకున్నారు. కేసీయార్ ఇలా ఆలోచన చేస్తోన్న సమయంలోనే కాంగ్రెస్ మరోలా ఆలోచన చేసింది.



# అభివృద్ధిలో కేసీయార్‌తో పోటీ పడలేం

సంక్షేమ పథకాల్లో అయితే ఆయన దరిదాపుల్లోకి కూడా వెళ్లలేం. ఆదర్శ పాలనలో మనమే కాదు దేశంలో ఎవ్వరూ కేసీయార్ కు సాటి రారు. మరి ఎన్నికల్లో ఎలా గెలవడం? ఈ ఆలోచనలే 2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకత్వాన్ని కంగారు పెట్టాయి. కేసీయార్ ఇచ్చిన సంక్షేమం కన్నా ఎక్కువ ఇస్తామని మాయ మాటలు పేర్చి మేనిఫెస్టో గుద్ది జనంపైకి వదిలితే వర్కవుట్ అవుతుందేమో అనుకున్నారు. కొండకు వెంట్రుక వేస్తున్నాం. వస్తే కొండ వస్తుంది. లేదంటే వెంట్రుక పోతుంది అన్నది కాంగ్రెస్ లాజిక్. అందుకే ఆరు గ్యారంటీలను తెరపైకి తెచ్చారు. రైతు రుణ మాఫీ అన్నారు.రైతు బంధును కేసీయార్ కు మించి ఇస్తామన్నారు. మహిళలను కడుపులో పెట్టుకుని చూసుకుంటామన్నారు. కేసీయార్ సంక్షేమాన్ని అందుకున్న అశేశ తెలంగాణా ప్రజలు కాంగ్రెస్ హామీలకు ఆకర్షితులయ్యారు. ఏమో నిజంగానే ఇస్తారేమో ఓసారి ఓటేస్తే పోలా అనుకున్నారు. గ్రేటర్ పరిధిలో ఉండే ప్రజలు మాత్రం కాంగ్రెస్ కల్లబొల్లి కబుర్లను నమ్మలేదు. వారు ట్రాప్ లో పడలేదు. అందుకే గ్రేటర్ లో కాంగ్రెస్ బోణీ కొట్టలేకపోయింది. గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం అమాయక ప్రజలు కాంగ్రెస్ మాటలు నమ్మి అధికారం కట్టబెట్టారు. అందుకే బొటాబొటీ మెజారిటీతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది.






## అంతన్నాడింతన్నాడు..గంగరాజు
## అందరినీ నట్టేట ముంచాడు గంగరాజు

ఎన్నికల ప్రచారంలో అరచేతిలో వైకుంఠాన్నే చూపించింది కాంగ్రెస్ నాయకత్వం. దాని వలలో పడే ప్రజలు కాంగ్రెస్ కు అధికారం కట్టబెట్టారు. అధికారంలోకి వచ్చాక ఇక వారు చెప్పిన హామీలు అమలు చేస్తారు కదా అని ప్రజలు ఆశగాఎదురు చూశారు. రోజులు వారాలు నెలలూ గడుస్తోన్న ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా అమలు చేయలేదు కాంగ్రెస్. రుణమాఫీ చేస్తామన్నారు. చేయలేదు. సవాలక్ష కొర్రీలు పెట్టి కొద్ది మందికి కొంత మాత్రమే మాఫీ చేసి చేతులు దులుపుకున్నారు. పైకి మాత్రం మాఫీ చేసేశాం అన్నారు. లక్షల ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలికారు. కానీ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండానే ఏడాది పాలన సంబరాలు చేసుకుని తమ భుజాలు తామే చరుచుకుని మురిసిపోయారు. రైతు బంధు పథకం ఏమైందో ఎవరికీ అర్థం కావడం లేదు. దళిత బంధు అయితే అడ్రస్సే లేదు. బీసీ బంధుకు పాతరేశారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు లేవు. సాగునీటి ప్రాజెక్టులు లేవు. ఉన్న కాళేశ్వరం ప్రాజెక్టును కూడా బొంద పెట్టేశారు. కాంగ్రెస్ రానంత వరకు చెరువులు ,కాలువలు జలసిరితో కళ కళ లాడిపోతూ ఉండేవి. కాళేశ్వరం ప్రాజెక్టు పుణ్యామా అని ఆకుపచ్చదనంతో తెలంగాణా మెరిసిపోయింది. మరి





ఏడాది పాలనకే ఈ నీళ్లన్నీ ఏమైపోయాయి? ఎందుకని పంట పొలాలకు నీళ్లందక భూములు ఎండిపోతున్నాయి? రైతుల నుండి ధాన్యాన్ని ఎందుకు కొనలేకపోతున్నారు? రైతులకు మళ్లీ ఆత్మహత్యలే శరణ్యమన్న భావన ఎందుకు వస్తోంది? ఛస్.. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ మనకి టోకరా వేసేసిందని అర్థం కావడానికి తెలంగాణా సమాజానికి ఏడాది పట్టింది.



## కాంగ్రెస్ కు ఓటేసి బి.ఆర్.ఎస్. ను ఓడించి తప్పు చేశాం

**మనం కూర్చున్న చెట్టుకొమ్మను మనమే నరుక్కున్నాం**

పదేళ్ల కేసీయార్ పాలనలో అంతా నిర్మాణాత్మకమే. కొత్త ప్రాజెక్టులు కట్టారు. లక్షలాది ఇళ్లు కట్టారు. అన్ని జిల్లాల్లోనూ ప్రభుత్వ కార్యాలయాలు కట్టారు. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణ పనులతో కళ కళలాడిపోయింది కేసీయార్ హయాంలో. మరి ఇపుడేం జరుగుతోంది? రేవంత్ రెడ్డి వచ్చారు. హైడ్రా తెచ్చారు. వచ్చిన హైడ్రా ఏం చేస్తోంది? పేద మధ్య తరగతి ప్రజల గుండెలు కూల గొడుతోంది. వారు జీవితాంతం రెక్కలు ముక్కలు చేసుకుని ఆదా చేసుకున్న సొమ్ముతో ప్రభుత్వ అనుమతులతో నిర్మించుకున్న ఇళ్లను హైడ్రా నిర్దాక్షిణ్యంగా కూల్చి వేసింది. రాత్రికి రాత్రే సొంతింటి కలను సాకారం చేసుకన్న ఆనంద లేకుండా కళ్లల్లో గునపాలు దింపింది. గుండెల్లో అణుబాంబులు పేల్చింది.కేసీయార్ ది నిర్మాణాల యుగం అయితే రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ఏడాదిలోనే విధ్వంసాల శకాన్ని ఆవిష్కరించింది. అక్రమ నిర్మాణాలన్న ముసుగులో పేదల ఇళ్లను కూల్చివేసిన హైడ్రా కానీ రేవంత్ ప్రభుత్వం కానీ కోటీశ్వరుల అక్రమ కట్టడాల జోలికి మాత్రం పోలేదు ఎందుకని? ఏదో






మతలబు ఉంది. ఎక్కడో పొరపాటు జరిగింది. అని తెలంగాణా ప్రజలు ఇపుడు నాలిక్కరుచుకుంటున్నారు. చాలా మంది బయటకు చెప్పుకోవడం లేదు కానీ. తమ సన్నిహితుల దగ్గర సంభాషణల్లో మాత్రం ఔను మనం తప్పు చేశాం.మనల్ని చల్లగా చూసిన కేసీయార పార్టీని ఓడించాం. ఏదో చేస్తారనుకుని కాంగ్రెస్ కు అధికారం కట్టబెట్టాం. ఇపుడు ఫలితం అనుభవిస్తున్నాం అని భోరు మంటున్నారు.



నేడు విధ్వంస పాలనలో  అడవులే ఆవిరైపోతున్నాయి
కేసీయార్ పర్యావరణానికి పెద్ద పీట వేశారు. ప్రపంచాన్ని చదువుకున్న మేధావి కాబట్టి అడవుల ప్రాధాన్యత తెలిసిన వాడు కాబట్టి హరిత వనాలను విస్తరించే మహాయజ్ఞానికి శ్రీకారం చుట్టి పదేళ్ల పాటు దాన్ని  కొనసాగించాడు. మొక్కల పెంపకంతో ఆకుపచ్చ దనాన్ని పెంచి  రాష్ట్రాన్ని  ప్రాణవాయువుకే రాజధానిగా మార్చాడు. వన్య ప్రాణులు కేసీయార్ హయాంలో ఊపిరి పీల్చుకుని హాయిగా ఉండేవి. జీవ వైరుధ్యం అద్భుతంగా ఉండేది. మరి ఇప్పుడో... దానికి పూర్తి భిన్నం. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీకి చెందిన 400 ఎకరాల్లో పెరిగిన అద్భుత వనాన్నీ..అందులోని జీవరాశులను..వన్య ప్రాణులనూ తరిమేసేలా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోన్న విధ్వంసాన్ని ఏమనాలి? వన్యప్రాణులయితే మానవజాతినే శపిస్తున్నాయి. చెట్టూ చేమా  కన్నీళ్లు చేస్తున్నాయి. పర్యావరణ వేత్తలు ఇది మంచిది కాదని హెచ్చరిస్తున్నారు. అయినా కాంగ్రెస్

# ఆయన హరిత వనాలను నాటాడు

## పర్యావరణ మంత్రాన్ని జపించాడు



పాలకులు  పట్టించుకోవడం లేదు. కోట్లకు కోట్ల ముడుపుల కోసం పచ్చటి వనాన్ని  బలిపీఠం ఎక్కించడానికి సిద్ధమైపోయింది కాంగ్రెస్ ప్రభుత్వం. సుప్రీం కోర్టు పుణ్యమా అని తాత్కాలికంగా అయినా ఆ విద్వంసం ఆగింది.

S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

# అస్తవ్యస్థంగా ఉన్న వ్యవస్థలన్నింటినీ గాడిలో పెట్టిన పాలనా దక్షుడు కేసీయార్

గాడిలో పెట్టిన తెలంగాణాను చిందర వందర చేస్తోన్న కాంగ్రెస్ పదేళ్ల పాటు అహోరాత్రులూ శ్రమించి కేసీయార్ తెలంగాణాకు ఒక రూపు తెచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆగమాగం అయిపోయి ఉన్న తెలంగాణాకు దిశానిర్దేశనం చేయడానికి చాలా కష్టపడాల్సి వచ్చింది. అన్ని వ్యవస్థలనూ దారికి తెచ్చారు. ఆదర్శనీయనిర్ణయాలతో ముందు చూపుతో తన విజనరీతో ప్రగతి పథంలో తెలంగాణాను పరుగులు పెట్టించారు. అంతా బాగా సెట్ అయ్యిందనుకున్న తరుణంలో తెలంగాణాలో ప్రభుత్వం మారింది. కేసీయార పదేళ్ లపాటు పడ్డ కష్టాన్ని బూడిలో పోసిన పన్నీరుగా మార్చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చేస్తోంది. గాడిలో పడ్డ తెలంగాణా ఇపుడు మళ్లీ దారి తప్పేసింది. పదేళ్లపాటు నిరాటంకంగా సాగిన అభివృద్ధికి బ్రేకులు పడ్డాయి. కాంగ్రెస్ పాలనలోని విధ్వంసాన్ని చూసి బహుళ జాతి సంస్థలు తెలంగాణాలో పెట్టుబడులు పెట్టాలంటేనే ఆలోచించాల్సిన పరిస్థితులు



నెలకొన్నాయి. అంతా రివర్స్ అయిపోయింది. బతుకులు ఛిద్రమవుతున్నాయి. భవిష్యత్తు కానరావడం లేదు. ఒక్క తప్పుడు నిర్ణయం తెలంగాణానే సంక్షోభంలోకి నెట్టేసింది.





# రజతోత్సవ సమయాన పునరంకితం కాక తప్పదు

అయ్యిందేదో అయిపోయింది. మనుషులన్నాక తప్పులు చేయడం సహజం. చేసిన తప్పులు పునరావృతం కాకుండా చూసుకోవడమే  తక్షణ కర్తవ్యం. తెలంగాణా సాధన కోసం కేసీయార్ సంకల్ప దీక్ష చేపట్టిన రజతోత్సవ సమయమిది. తెలంగాణారాష్ట్ర సమితి పాతికేళ్ల ప్రస్థానాన్ని పురస్కరించుకుని నాలుగున్నర కోట్ల తెలంగాణా ప్రజల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని.. కొట్లాడి సాధించుకున్న తెలంగాణాను బంగారు తెలంగాణాగా తీర్చిదిద్దుకోడానికి మిగిలి ఉన్న ప్రణాళికలు అమలు చేయడానికి మరోసారి  కేసీయార్ పాలనా పగ్గాలు చేపట్టాలి. అందుకోసం కోట్లాది మంది తెలంగాణా ప్రజలు మరోసారి ఉద్యమ స్ఫూర్తితో మన తెలంగాణా కోసం మరోసారి  పునరంకితం కావాలి. జాగృతం కావాలి. చైతన్య దీప్తితో ముందడుగు వేయాలి. తెలంగాణాకు ఎవరి నాయకత్వం కావాలో తేల్చుకోవాలి. రజతోత్సవ సభా వేదిక సాక్షిగా దీనిపైనే తెలంగాణా అంతటా చర్చ జరగాలి.



# మూడక్షరాల నాయకుడికి..మూడక్షరాల వారసుడు

## తండ్రి ఆలోచనలకు అనుగుణంగా తెలంగాణాకు అంకితమైన పుత్రుడు

కోట్లాది మంది తెలంగాణా ప్రజలే తన కుటుంబం అనుకున్నారు కేసీయార్.ఆయన ఆలోచనలను అలాగే అంది పుచ్చుకుని ఎదిగారు ఆయన తనయుడు కల్వకుంట్ల తారకరామారావు.కేసీయార్ తెలంగాణా కోసం ఉద్యమానికి శంఖారావం పూరించిన సమయంలో కేటీయార్



అమెరికాలో కళ్లు చెదిరే జీతంతో ఐటీ ఉద్యోగం చేసుకుంటున్నారు. దేనికీ లోటు లేదు. అయితే తన తండ్రి మహాసంగ్రామానికి కదం తొక్కారని తెలియగానే కేటీయార్ విలాసవంతమైన



ఐటీ ఉద్యోగాన్నీ..కోట్లాది రూపాయల జీతాన్నీ తృణప్రాయంగా వదులుకుని తెలంగాణా వచ్చేశారు. వచ్చీ రావడంతోనే తెలంగాణా సాధనకోసం కేసీయార్ చేస్తోన్న ఉద్యమంలోకి ఉరికారు. నాన్న ఎలా ఆలోచిస్తారో...అచ్చం అలానే ఆలోచిస్తారు కేటీయార్. అందుకే తెలంగాణా ఉద్యమంలో కేసీయార్ ఆశయాలకు అనుగుణంగా ఉద్యమంలో కీలక పాత్రపోషించారు కేటీయార్. అరెస్టులు నిర్బంధాలు ఇతరత్రా ఇబ్బందులను ఎదుర్కొన్నారు. తెలంగాణా సాధించుకున్న తర్వాత బంగారు తెలంగాణాగా మలుచుకోవాలన్న కేసీయార్ లక్ష్యాన్ని నెరవేర్చడంలో కేటీయార్ తన వంతు పాత్ర పోషించారు. హైదరాబాద్ ను విశ్వ నగరంగా తీర్చిదిద్దారు. అమెరికాలో ఐటీ ఉద్యోగం చేసిన అనుభవంతో అమెరికాలో ఉన్న తనకున్న పరిచయాలను ఐటీ రంగపు అనుభవాన్ని రంగరించి హైదరాబాద్ లో ఐటీ కంపెనీల వెల్లువ సృష్టించారు. పురపాలక శాఖమంత్రిగా.. హైదరాబాద్ పై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఏ ప్రాంతం అభివృద్ధి చెందాలన్నా అక్కడి రహదారులు బాగా ఉండాలి. అమెరికా అధ్యక్షుడు కెనడీ దీన్ని ఉద్దేశించే ఓ సందర్భంలో అమెరికా రోడ్లు అద్భుతంగా ఉండడానికి అమెరికా సంపన్న దేశం కావడం కారణం కాదు.. అమెరికాలో మంచి రహదారులు ఉండడం వల్లనే అమెరికా సంపన్న దేశంగాఎదిగింది అన్నారు. ఇది అందరికీ వర్తిస్తుంది.









ఈ విజనరీతోనే తెలంగాణాలో అన్ని రహదారులనూ విశాలంగా నాణ్యతతో నిర్మించేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేశారు కేటీయార్. రాకపోకలకు మంచి సదుపాయలు కల్పించారు. లెక్కకు మించి ఫ్లైఓవర్లు, మెట్రో నెట్ వర్క్ లతో హైదరాబాద్ నగరమే ఓ భూతల స్వర్గంగా మారిపోయింది.అందుకే ప్రపంచ దేశాల ప్రతినిథులు హైదరాబాద్ వస్తే తెలంగాణా అభివృద్ధిని వేనోళ్ల కొనియాడుతున్నారు.ప్రపంచ దేశాలన్నింటికీ హైదరాబాదే డెస్టినీ అయ్యిందంటే అది కేటీయార్ చొరవ వల్లనే అన్నది బహిరంగ రహస్యం.మౌలిక సదుపాయాలు అద్భుతంగా ఉన్నాయి కాబట్టే హైదరాబాద్ కు విపరీతంగా పెట్టుబడులు తరలి వస్తున్నాయంటున్నారు. ఫార్ములా ఈ రేస్ ను హైదరాబాద్ కు తీసుకు వచ్చి తెలంగాణా పేరును అంతర్జాతీయ పటంపై బలంగా నిలిపారు కేటీయార్. ఆ విజయాన్ని తట్టుకోలేకనే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం





ఫార్ములా రేస్ పై నిరాధార ఆరోపణలు చేసి కోడి గుడ్డుపై వెంట్రుకలు పీకుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణాలో బి.ఆర్.ఎస్. అధికారంలోకి రాలేకపోవచ్చు. కానీ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో మజ్లిస్ సంప్రదాయ స్థానాలు మినహా మిగతా అన్ని స్థానాల్లోనూ బి.ఆర్.ఎస్. విజయకేతనం ఎగరేసిందంటే అది కేటీయార్ సాధించిన అతి పెద్ద విజయమే అని చెప్పక తప్పదు. గ్రేటర్ వాసులు ఇక్కడి అభివృద్ధికి ఇచ్చిన రెఫరెండమే గత ఎన్నికల ఫలితాలని రాజకీయ పండితులు సైతం అన్నారు. హైదరాబాద్ ను మరింతగా అభివృద్ధి చేయాలన్న కేటీయార్ ఆలోచనలకు గత ఎన్నికల్లో తాత్కాలికంగా చిన్న బ్రేక్ పడింది. దీన్ని ముందుకు కొనసాగించాలంటే తెలంగాణాలో తిరిగి కేసీయార్ పాలన రావల్సిందే అంటున్నారు మేథావులు. రజతోత్సవ సంబురాల వేళ ప్రతీ ఒక్కరూ దీనిపై దృష్టి సారించి పునరంకితం కావాలని పార్టీ నాయకత్వం సూచిస్తోంది.కేసీయార్ అనే మూడక్షరాల మహానాయకుడికి కేటీయార్ అనే మూడక్షరాల తిరుగులేని వారసుడు దొరికాడు. అందుకే కేసీయార్ స్వప్నం సాకారం దిశగా బి.ఆర్.ఎస్. కూడా అడుగులు వేస్తోంది.

# ఉద్యమంలో అర్జునుడు అభివృద్ధిలో కేసీయార్ కు శిష్యుడు

## కార్యదక్షతకు మారుపేరుగా నిలిచిన సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు



తెలంగాణా ఉద్యమం ఆరంభం నుంచి కేసీయార్ వెన్నంటే ఉన్న వారిలో కేసీయార్ మేనల్లుడు హరీష్ రావు ఒకరు.ఉద్యమంలో కేసీయార్ వ్యూహాలకు అనుగుణంగా క్లిష్టమైన కార్యాలను కూడా సునాయసంగా నెరవేర్చేవారు హరీష్ రావు. కేసీయార్ మెదడులో అనుకున్నది హరీష్ రావు ఆచరణలో పెట్టేస్తారని అంటారు. అంత పాదరసం.హరీష్ రావు లోని చురుకుదనాన్నీ..తెలంగాణా పట్ల ఉన్న అంకిత భావాన్ని దృష్టిలో పెట్టుకునే కేసీయార్ హరీష్ రావును ప్రోత్సహించారు. కేసీయార్ తనపై ఉంచిన నమ్మకాన్ని హరీష్ రావు ఏనాడూ వమ్ము చేయలేదు. 2004లో కేసీయార్ సిద్ధిపేట నియోజక వర్గ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాల్సి వచ్చినపుడు ఉప ఎన్నికల్లో హరీష్ రావు గెలిచారు. అప్పటి నుంచి వరుసగా ఏడు సార్లు సిద్ధిపేటలో విజయాలపై విజయాలు సాధిస్తూ ప్రతీ సారీ మెజారిటీ పెంచుకుంటూ ఆదర్శ నియోజక వర్గంగా సిద్ధిపేటను అభివృద్ధి చేశారు హరీష్ రావు. నీళ్లు నిధులు.. నియామకాలకోసం తెలంగాణా ఉద్యమాన్ని చేపట్టారు కేసీయార్. కొట్లాడి సాధించుకున్న తెలంగాణాలో నీళ్లపై ప్రత్యేక దృష్టి సారించారు. జలకళ ఉట్టిపడేలా జలసిరి పెరిగేలా రాష్ట్రాన్ని పరుగులు పెట్టించాలనుకున్నారు కేసీయార్. అందుకే తన కేబినెట్ లో హరీష్ రావుకు నీటిపారుదల మంత్రిత్వ శాఖను అప్పగించారు. ఎందుకంటే హరీష్ రావుకు ఒక పని చెబితే ఇక గుండెలపై చెయ్యేసుకుని ప్రశాంతంగా ఉండచ్చని కేసీయార్ నమ్మకం. కేసీయార్ ఆశించినట్లుగానే..కేసీయార్ మనో సంకల్పానికి అనుగుణంగా సాగునీటి పారుదల శాఖ మంత్రిగా హరీష్ రావు మిషన్ కాకతీయ, మిషన భగీరథలను తిరుగులేని విధంగా అమలు చేసి విజయం సాధించారు. 45వేలకు పైగా చెరువులను కాకతీయ మిషన్ ద్వారా పునరుద్ధరించారు. ఈ క్రమంలో తెలంగాణాలో భూగర్భజల మట్టాలు కూడా అద్భుతంగా పెరిగాయి. దానికి హరీష్ రావు తీసుకున్న నిర్ణయాలు



అనుసరించిన విధానాలే కారణం. వీటికి కేసీయార్ దిశానిర్దేశనండఉండనే ఉంది.ఉద్యమంలో వీర భద్రుడిలా వ్యవహరించిన హరీష్ రావు పాలక పక్షంలో అజాత శత్రువుగా పేరు తెచ్చుకున్నారు. వివాదాలకు దూరంగా ఉంటూ కేసీయార్ లక్ష్యమైన బంగారు తెలంగాణా కోసం అహోరాత్రులూ శ్రమిస్తున్నారు. కేసీయార్ నేతృత్వంలో తెలంగాణాకు జలసిరి



తీసుకురావడంలో భాగంగా కాళేశ్వరం ప్రాజెక్టు ను అద్భుతంగా ..అత్యంత వేగంగా రికార్డు సమయంలో నిర్మించడంలో హరీష్ రావు కష్టం చాలా ఉంది. తన జీవితంలోనే తెలంగాణా సాధించుకోవడం తర్వాత చెప్పుకోదగ్గ విజయం ఏదైనా ఉందంటే అది కాళేశ్వరం ప్రాజెక్టులో తాను భాగస్వామి కావడమే అంటారు హరీష్ రావు. గత అసెంబ్లీ ఎన్నికల్లోనూ బి.ఆర్.ఎస్. గెలిచి అధికారంలోకి వచ్చి ఉంటే తెలంగాణా మరింతగా ప్రగతి పథంలో పరుగులు పెడుతుందని అంతా అనుకున్నారు. అయితే కాంగ్రెస్ మోసకారి మాటలు నమ్మి ప్రజలు ఆ పార్టీకి పట్టం కట్టారు. అదే తమ కొంప ముంచిందని ప్రజల్లో పశ్చాత్తాపం మొదలైంది. నీటి పారుదల శాఖమంత్రిగా సాగునీటి రంగంలో అద్భుతాలు సాధించిన హరీష్ రావు వైద్య ఆరోగ్య శాఖమంత్రిగా వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారు. ఆర్థిక మంత్రిగా క్రమశిక్షణతో అడుగులు వేశారు. రజతోత్సవ సంబరాల సాక్షిగా బి.ఆర్.ఎస్. ను మరోసారి అధికారంలోకి తీసుకురావడానికి యావత్ తెలంగాణా ప్రజానీకంలో చైతన్య స్ఫూర్తి రగిలించాలని హరీష్ రావు పట్టుదలగా ఉన్నారు.



తెలంగాణా ఉద్యమం ఉధృతంగా సాగుతోన్న సమయం. తండ్రి కేసీయార్ ఉద్యమనాయకుడిగా ప్రాణాలకు తెగించి పోరాడుతోన్న తరుణం. తెలంగాణా బిడ్డగా తెలంగాణా ఉద్యమంలో భాగస్వామి కావాలని అన్న కేటీయార్ అమెరికాలో ఉద్యోగాన్ని వదులుకుని హైదరాబాద్ చేరారు. సరిగ్గా అప్పుడే కేసీయార్ తనయ కల్వకుంట్ల కవిత అమెరికాలో బ్రహ్మాండమైన ఉద్యోగానికి రాజీనామా చేశారు. భర్తతో కలిసి హైదరాబాద్ లో అడుగు పెట్టారు. ఉద్యమంలో తండ్రికి వెన్నంటే నిలిచారు. తెలంగాణాకోసం పోరాడాల్సిన బాధ్యత కేసీయార్ తనయగా తనపైనా ఉందని నమ్మారు. అందుకే పోరాటానికి పిడికిళ్లు బిగించారు. తెలంగాణా జాగృతి పేరిట సంస్థను ప్రారంభించారు కవిత. ఉద్యమ సమయంలోనే తెలంగాణా ప్రజల ఆరాధ్య పండగ అయిన బతుకమ్మ పండుగను విస్తృతంగా ప్రచారం చేశారు. తెలంగాణా ఉద్యమం ఫలించి







# అన్నకు తగ్గ చెల్లెలు...

# తండ్రిని మించిన తనయ

## తెలంగాణా సమాజాన్ని జాగృతం చేసిన సాంస్కృతిక రాయబారి





కేసీయార్ పోరాట దాటికి కేంద్రం తలవంచక తప్పలేదు. తెలంగాణా రాష్ట్రం ఇవ్వక తప్పలేదు. తెలంగాణా తొలి ముఖ్యమంత్రిగా కేసీయార్ ప్రమాణ స్వీకారం చేశారు. ఉద్యమ సమయంలో తెలంగాణా సంస్క ృతి, సంప్రదాయాలను విశ్వజనీనం చేయాలని నినదించిన కవిత తన తండ్రి ప్రభుత్వంలో బతుకమ్మ పండగకు రాజయోగం తెచ్చారు. రాష్ట్ర రాజధానిలో బతుకమ్మ పండుగను ప్రభుత్వమే అధికారికంగా వైభవంగా నిర్వహించేలా నిర్ణయం తీసుకున్నారు. అంతే కాదు అప్పుడే ప్రపంచ దేశాల్లోనూ తెలంగాణా ప్రజలు ఉన్న ప్రతీ దేశంలోనూ బతుకమ్మ పండగ ఆడుకునేలా చేయడంలో కవిత కీలక పాత్ర పోషిం చారు. ఇక కాలక్రమంలో లోక్ సభకు ఎన్నికైన కవిత పార్ల మెంటులో తెలంగాణా వాణిని చాలా బలంగా వినిపించారు.



నిజామాబాద్ లో పసుపు బోర్డు ఏర్పాటు చేసి తీరాల్సిందేనని కేంద్రంపై ఒత్తిడి తెచ్చారు. కేంద్రం దిగిరాక తప్పని పరిస్థితులు తెచ్చారు. దీంతో గత ఎన్నికల సమయంలో పసుపు బోర్డు ఏర్పాటును ప్రకటించక తప్పలేదు. అభివృద్ధి విషయంలో



కేసీయార్ ఆలోచించిన విధంగానే కవిత కూడా ఆలోచిస్తారు.నిజామాబాద్ ఎంపీగా ఉన్న సమయంలో నియోజక వర్గాన్ని ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేశారు కవిత.



tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది




www.Sandeshtv.in
SANDESH PLUS